# దీపం చెప్పిన కతలు

గోపిని కరుణాకర్

## ప్రేమకత

దెయ్యం పట్టినట్టు కొమ్మల్ని ఇరబోసుకోని గాలికి ఊగిపోతా వుండాది యాపచెట్టు.

చిలకముక్కు దీపం ప్రేమకత నెత్తుకునింది.

''ఆపాపు! ఏమే... దేశంమింద ఇన్ని సమస్యలుండగా నీకు ప్రేమకతే కావాల్స వచ్చిందా?'' అని కసురుకునింది గుడిసింటి దీపం.

''ఏమమ్మా! రైతులంటే ఎప్పుడూ ఏడుపులు, పెడబొబ్బలేనా? వాళ్ళకు ప్రేమలుండవా? అపిమానాలుండవా?'' అని మూతి తిప్పింది చిలకముక్కు దీపం.

''ఎందుకుండవు? వుంటాయి. పారే నీళ్ళల్లో శంఖాన్ని ముంచితే తీర్థమైతింది. ముడ్డి కడుక్కుంటే మైలపడితింది. మనసుని కదిలిస్తే దేన్నయినా కవిగట్టి కత చెయ్యొచ్చు. కాకపోతే పారే నీళ్ళల్లో శంఖాన్ని ముంచినట్టుండాలి'' అని చెప్పింది పెద్దింటి దీపం.

ఆ మాటతో నోరు మూసుకునింది గుడిసింటి దీపం.

''ఎగవింటిది పీలేరు తల్లి కత చెప్పింది గదా! ఆపేటి ఒడ్డున జరిగిన ప్రేమకత చెప్తాను మీకు'' అని కతనెత్తుకునింది చిలకముక్కు దీపం.

* * *

కల్లేణమ్మ కాలేజీ పిలకాయలకి అన్నం వండిపెట్టేది.

మగపిలకాయలతోపాటూ ఇద్దురు ముగ్గురు ఆడపిలకాయలు గూడా వచ్చి బోంచేసి పోతా వున్నేరు. వాళ్ళల్లో శ్యామలారెడ్డి గూడా వున్నింది.

పెదబ్బతోపాటే కాలేజీలో సదవతా వున్నింది ఆయమ్మి.

నన్నెలుపు, పెదపెద్ద చేపకళ్ళు, తలమింద నుంచి పిరుదుల మీదికి జలపాతం దూకినట్టు ఒత్తుగా, నల్లగా మోహన్ని కలిగించే కురులు సితార సినిమాలో బానుప్రియ మాదిరి వుండేది.

దొంగచూపులు చూస్తా పక్కకి నవ్విందంటే పగప





## దిల్ లియా దర్ద్ 'దియా'...

అందాల సుందరి దియా మీర్జా వేస్తున్న 'తుమ్ సా నహీ దేఖా' సినిమా మీద అభిమానులకు చాలా చాలా ఆశలు వున్నాయి. ఎందుకంటే ఇది డెమీమూర్ సినిమాకు దేశవాళీ వెర్షన్. తనను శారీరకంగా సంతృప్తిపరచని హీరో మీద ఆ సినిమాలో నాయిక విపరీతమైన వ్యామోహం పెంచుకుంటుంది. సినిమాలో బోలెడంత మసాలా వుంటుందని జనం చొంగలు కార్చుకుంటున్నారు. కానీ అంత సీనేం లేదంటున్నది దియా. ఇది మనసులను కదిలించే మానవీయ కథ అంటూ గంభీరంగా చెబుతోంది. ముందు తారలంతా అలాగే అంటారు. ఎందుకలా అని మాకూ సందేహం వచ్చింది. కూపీలాగితే తెలిసిందేమిటయ్యా అంటే వీళ్లు ముందే అన్నీ చెప్పేస్తే మిగతా నిర్మాతలు కూడా వెంటబడి వేధిస్తారట మాకూ కొంచెం 'బోనస్' ఇవ్వమని...!!! మరి అందరికీ బోనస్ ఇస్తే కొంప కొలంబో అయిపోదూ...? అందుకన్నమాట...

ట్టిన నాగుపాము కసిగా కాటేసినట్టు వుండేది.

శ్యామలారెడ్డి అంటే పెదబ్బకి చాలా ఇష్టంగా వున్నింది.

ఆడపిలకాయలు వస్తే పెదబ్బే దగ్గరుండి వడ్డించేవాడు. ఆమాట ఈమాట చెప్తా భలే కుశాలగా నవ్వించేవాడు.

శ్యామలారెడ్డికైతే ఇంకా ఇష్టంగా, భలే ఇదిగా కొసరికొసరి వడ్డించేవాడు.

ఆయమ్మి గూడా వద్దు వద్దంటానే, ముసిముసిగా నవ్వతానే, చూపులతో పెదబ్బని కొంచెంకొంచెం కొరుక్కుతింటానే, కోడి గెలికినట్టు గెలకతానే భోంచేసేది.

చూపులు చూపులు కలిసినాయి.

పెదబ్బమింద ఇష్టమున్నెట్టు తెలిసిపోతానే వుండాది.

''ఇప్పుడెట్టా మనసు విప్పి మాట్లాడుకునేది? ఏం చెయ్యల్ల?'' అని లైబ్రరీ మెట్ల మింద కూర్చోని తెగ ఆలోచించేవాడు.

చలం రచనల్లోని ప్రేమతో కూడిన వాక్యాలు వుంటాయిగదా! దేవరకొండ బాలగంధారతిలక్ 'అమృతం కురిసిన రాత్రి' కవితా సంపుటిలో అందమైన కవితా పాదాలుంటాయి గదా! వాటిని దొంగిలించేసి పేపర్‌మింద అందంగా పేర్చి లెటర్ రాసినాడు.

ఆ లెటర్ని శ్యామలారెడ్డి తినే అరిటాకు కింద పెట్టినాడు.

భోంచేసిన తర్వాత అరిటాకు మడవబోయింది. ''మ్మెయ్ శ్యామల... నీకు ఇష్టమైతే ఆకుని లోపలికి మడువు. లేదంటే బయటకి వండువు'' అన్నేడు.

నవ్వతా అరిటాకును లోపలికి మడిచింది. లోపలికి మడిచిన సగం ఆకుకింద లెటర్ వున్నింది. తీసి ఎవురికీ తెలియకుండా జాకెట్లో పెట్టుకునింది.

పెదబ్బ భలే సంతోసపడిపాయినాడు.

ఇష్టం లేదనుకో ఆకుని బయటకు మడిచేది. బయటికి మడిచిన సగం ఆకు కింద వుండే లెటర్ గూడా కనిపించేది కాదు. ఎక్కడ బయటకు మడిచేస్తుందోనని ఎంతగా భయపడిపొయినాడో?

ఆ ఒక్కక్షణంలో ప్రపంచమే తలకిందులైనట్టు అనిపించింది.

ఆ లెటర్‌కి బదులుగా జవాబు వచ్చింది.

లెటర్ని అరిటాకు కింద పెట్టి ఈసారి బయటకు మడిచింది. పెదబ్బ ఆకు కింద వుండే లెటర్ని తీసుకుని జేబీలో పెట్టుకున్నాడు.

శ్యామలారెడ్డి ఆ లెటర్లో ఏం రాసిందంటే!

పెదబ్బా... నువ్వంటే నాకు చానా ఇష్టం.

ఆ ఇష్టం నాలో ఎందుకు కలిగిందో! ఎలా కలిగిందో చెప్పలేను. నన్ను మింగేసేట్టు ఎంతో ఇష్టంగా చూసేవాడివిగదా! నాకైతే భలే కోపంగా వున్నింది. వొంటిమింద జెర్రులు, తేళ్ళు పాకినట్టు కంపరంగా వున్నింది.

నువ్వు మొండోడివిగదా! మొండోడు రాజుకంటే బలవంతుడు. కన్ను ఆర్పకుండా నన్నే చూస్తా వుండేవాడివి. నాకోసం నీకళ్ళు వెతకతా వుండేవి. నేను కనిపిస్తే చాలు ఆనందంతో నీ కళ్ళల్లో నీళ్ళు తిరిగేవి.

కన్నీటితో తడిసిన ఆ చూపే నన్ను పిచ్చిదాన్ని చేసింది.

నన్ను మింగేసేట్టు ఎంతో ఇష్టంగా చూస్తావుగదా! రానురానూ నన్ను అలా చూడ్డమే నాకు ఇష్టంగా వున్నింది.

పుస్తకం పట్టుకుంటే చదవబుద్దేసేది గాదు! నువ్వే గుర్తుకొచ్చేవాడివి.

సెలవుల్లో ఊరికెళితే మల్లా నిన్ను చూసేంతవరకు దిగులుగా వుండేది. అన్నం ముందు కుర్చుంటే ముద్ద దిగేదిగాదు.

ఇన్నాళ్ళూ మాయవ్మా, మా నాయనకి దూరమై పీలేరుకొస్తే దిగులుగా, బాధగా వుండేది. ఇప్పుడు నీకు దూరమై మా వూరికి పోతే అంతకంటే వెయ్యి రెట్లు దిగులుగా, బాధగా వుంటుంది.

ఎందుకు పెదబ్బా? అని రాసింది.

ఆ లెటర్ని ఎన్నిసార్లు చదువుకున్నాడో తెలీదు. రాత్తిరిపూట మిద్దిపైన లైటు వేసుకుని ఐదారుమంది పిలకాయలు చదువుకునే వాళ్ళు. శ్యామలారెడ్డి గూడా వచ్చేది.

పుస్తకాన్ని ముందు పెట్టుకుని సదవకుండా ఒకళ్ళనొకళ్ళు చూసుకుంటా వొళ్ళు మరిచేవాళ్ళు. మోకాళ్ళపైకి ఎగదీసినట్టు వుండే స్కర్టు కింద తొడలు నల్లగా నిగనిగలాడతా వుండేవి.

మిగిలిన పిలకాయలు పుస్తకం మింద మనసు పెట్టి చదువుకుంటా వుంటే, వీళ్ళిద్దరూ ఒకరి మనసు నొకరు చదువుకుంటా వుండేవాళ్ళు.

* * *

పెదబ్బకి ఆటలన్నా, చదువన్నా అంత ఇష్టం వుండేదిగాదు.

లైబ్రరీలో కూర్చోని కతలు, మిట్టమీదుండే నవల్లు చదవడమంటే ఇష్టం. బాలాజీ వైన్స్‌లో రెడ్డిశేఖర్ అనే సావాసకోపుతో మందుకొట్టడమంటే ఇష్టం. శ్యామలారెడ్డితో గడపడమంటే ఇంగా ఇంగా ఇష్టం.

కాలేజీ వొదిలితే ఎప్పుడు చూసినా మిట్టమీదుండే లైబ్రరీలోనే వుండేవాడు.

సెక్సు, రొమాన్సు వున్న కతలు, నవల్స్‌ని ర్యాకుల్లో ఆబాగా వెతికివెతికి చదివేవాడు.

అలా వెతుకుతుంటే కంటపడింది చలం మైదానం. పెదబ్బ కామదాహాన్ని తీర్చింది ఆ నవల. ఒకటిగూడా వొదలకుండా లైబ్రరీ అంతా వెతికివెతికి చలంగారి నవల్సు, కతలు చదివేవాడు.

చలం సెక్సు రచయితగానే పెదబ్బకి పరిచయం. ఆ రచనల్లోని గొప్పతనం పెదబ్బకి తెలిసేదిగాదు. కానీ మామూలు సెక్సు పుస్తకాలకీ, చలం పుస్తకాలకీ ఏదో తేడా వుండేది.

మనసుపెట్టి చదివితే బంగేకు తాగినట్టు మత్తుగా వుండేది.

ఆ మత్తు మల్లామల్లా కావాలనిపించేది.

మైదానం నవల్లో రాజేశ్వరి మాదిరి వుండేది. శ్యామలారెడ్డి కాటుక కళ్ళల్లో చలం రచనల్లోని మహాసౌందర్యం వుండేది. ఎంత ఆస్వాదించినా తనివితీరేది గాదు.

గరండాలు (రైలువంతెన) దెగ్గిర రైలుపట్టాల మింద చేయి చేయి పట్టుకుని నడిచేవాళ్ళు. సాయంత్రం పొద్దు వాలుతున్నప్పుడు నదిలోకి దిగి బండరాళ్ళ మింద వాలేవాళ్ళు.

పొద్దు అంకాలమ్మ కొండమింద వాలి ఎర్రని తోక ఆడిస్తా వుండేది.

అప్పుడు చూడాలి ఆకాశాన్ని! రంగులతో

వసంతాలాడినట్టుండేది. ఎవరో మోడాలను బంగారంలో ముంచి ఆకాశంలోకి ఎగరేశారు.

గూటికి చేరే కొంగలగుంపు ఎగురుకుంటా పోతా వుంటే ముత్యాల దండని విసిరేసినట్టుండేది.

నాట్లు వేస్తున్న కూలీల గొంతులో ఊపిరి పోసుకున్న పాట రెపరెపమని రెక్కలాడిస్తా వచ్చి పెదబ్బ ఎదపై వాలేది.

రైలు పట్టాలపై బతుకుబండిని తోసుకుపోతున్న గ్యాంగ్‌మెన్ 'టంగ్ టంగ్‌మంటా' శ్రమశంఖారావం చేస్తా శ్యామలారెడ్డి వొళ్ళో సేదతీరుతున్న పెదబ్బని తట్టి లేపేవాడు. కళ్ళముందు కదిలే అస్తిపంజరం జీవన పోరాటం చేస్తా వుండేది.

తెల్లవారెప్పుడో పాలుపట్టి వచ్చిన బిడ్డకు పాలివ్వడానికి కూలికిపోయిన ఓ తల్లి గరండాలమిండ వడివడిగా అడుగులేస్తా పెదబ్బ కళ్ళమీంచి నడుచుకుంటా పొయింది. నిండుకుండ మాదిరి ఆమె జీవన సౌందర్యంతో తొణికిసలాడతా వుండాది.

కరువు పెట్టింది గదా!

బక్రెమకలు బయటపడి పీలేరుతల్లి క్షయరోగి మాదిరి రాళ్ళమింద నుంచి ఖల్‌ఖల్‌మని దగ్గతా వుండాది. పాణంపోక, రాక గురగురా కొట్టకలాడతా వున్నింది.

అంతలోనే రంగులన్నీ వెలిసిపోయి చీకట్లు ముసురుకుంటా వుంటే పెదబ్బకి దిగులుగా వుండేది.

పల్లె మెడపట్టి గెంటేస్తే పీలేరుతల్లి పంచన చేరిన కూలీ జనం గుడిసెల్లో దీపాలు పొడిచినాయి. గోరంత దీపాలు కొండంత వెలుగునిస్తా వుండాయి.

శ్యామలారెడ్డి రొమ్ముల్లో ముఖాన్ని దాచుకునేవాడు. ఎచ్చెచ్చగా నలిగిన మొగిలి పూరేకుల్లా పలవరించేవి. పెదబ్బ చేతిని పట్టుకుని ప్రేమనుంచి సమాధి వరకూ నడిపించుకుని పొయ్యేది.

* * *

పొద్దున్నే ఎనిమిది గంటలకే కాలేజీ.

పెదబ్బ పుస్తకాలు సర్దుకుంటా వుంటే శ్యామలారెడ్డి వచ్చింది.

"పెదబ్బా... వస్తావా కాలేజీకి" అని అడిగింది.

"మనిద్దరం కలిసిపోతే బాగుండదు. నువ్వు ముందు పో! తర్వాత నేను వస్తాను" అన్నేడు.

"మీ అమ్మ లేదా?" అని అడిగింది పెదబ్బని తినేసేట్టు చూస్తా.

"వంటింట్లో దోసెలు పోస్తా వుండాది" అని చెప్పినాడు.

"తలకు పోసుకున్నావా పెదబ్బా?" అని అడిగింది నుదుటిమింద పడిన జుట్టులోకి వేళ్ళను పోనిచ్చి.

వున్నెట్టుండి మునిపంటితో పెదబ్బ బుగ్గల్ని కొరికింది.

గుండె లొటలొటా కొట్టుకునింది పెదబ్బకి.

గిరుక్కున తిరిగి పరిగెత్తబోయింది. జడ పట్టుకుని దెగ్గిరికి తీసుకున్నేడు. ముఖంలో ముఖం పెట్టి ఆత్తరమాత్తరంగా పెదాలని అందుకున్నేడు.

కింద పెదవిని కసుక్కున కొరికినాడు. 'అబ్బాని' మూలిగింది.

నెత్తురుతో సహా పెదాలని చప్పరిస్తా వుండాడు.

ఉప్పు పట్టించిన మామిడికాయ ముక్కల్ని చప్పరించినట్టుండాది.

బలవంతంగా విడిపించుకుని పరిగెత్తింది.

ఆరోజు,

కాలేజీలో కొత్తగా చేరిన ద్వారకనాథరెడ్డి అనే పిలగాడితో నవ్వతా మాట్లాడతా వున్నింది. అది పెదబ్బకి నచ్చలేదు. సాయంత్రం గరండాల దెగ్గిర కలుసుకున్నప్పుడు మాట్లాడకుండా కోపంగా వున్నేడు.

చేతులు పట్టుకోకుండా పట్టాలమింద నడస్తా వుండారు.

"ఎవురుమ్మే వాడు?" అని అడిగినాడు పెదబ్బ.

"ఎవురు?" అనింది అర్థంగాక.

"పొద్దున్నుంచి నన్ను పట్టించుకోకుండా కొత్తగా వచ్చినోడితో నవ్వతా మాట్లాడతా వున్నేవుగదా! వాడు" అన్నేడు కుళ్ళుగా చూస్తా.

"అందుకా ఈ అలుగు. వాడు మాకు దగ్గిర చుట్టం" అనింది.

"అయితే? నన్ను పట్టించుకునేది లేదా?"

"వాడికి తెలిస్తే మాయమ్మా మానాయనకి చెప్పేస్తాడు".

"చెప్పేస్తే నన్ను ప్రేమించవా?"

ఏం మాట్లాడలేదు శ్యామలారెడ్డి.

"నువ్వంటే పాణం. మా అమ్మంటే నాకెంత ఇష్టమో, నువ్వన్నా అంత ఇష్టం. చెప్పు శ్యామల...? నన్ను ప్రేమించవా?" కళ్ళ నిండుకు నీళ్ళు పెట్టుకున్నాడు పెదబ్బ.

"మాయమ్మా, మా నాయనకి తెలిస్తే చంపేస్తారు" అనింది భయం భయంగా.

ఆ మాటతో చెంపలు పగలకొట్టినాడు.

పొద్దున్న గాయమైన కిందపెదవి చిట్లి నెత్తురొచ్చింది.

శ్యామలారెడ్డి కళ్ళల్లో నీళ్ళు తిరిగినాయి. వెనక్కి తిరిగి, ఏడస్తా పట్టాలమింద పరిగెత్తుకుంటా వెళ్ళిపొయింది.

చీకట్లు ముసురుకున్నాయి.


ఆపొద్దు పీలేరుతల్లి చనిపొయింది.

కూలీజనం పొయ్యిలు రగిలించి గంజికాచుకుంటా పీలేరుతల్లిని దహనం చేస్తా వుండారు.

పెదబ్బ ఇసికలో ముఖాన్ని దాచుకుని భలే ఏడ్చినాడు.

అని కత చెప్పింది చిలకముక్కు దీపం.

★



## హాల్లో జనం 'గాయబ్'

బాలీవుడ్ ఆర్థిక పరిస్థితి ఏమీ బాగాలేదు. జూన్, జులై నెలల్లో వచ్చిన సినిమాలన్నీ ఢమాలే. బిగ్‌బి'ని కూడా జనం ఇకచాల్లే అంటున్నారంటే ఎంత తెలివిమీరిపోయారో అర్థమవుతోంది. రాంగోపాల్ వర్మ సినిమా 'గాయబ్' మొదటివారంలోనే చాలా థియేటర్లలో మాయమైంది. అంత్రామాలి అందాలు కూడా ఎవరినీ అలరించలేకపోయాయి. ఇంటర్వెల్‌కే జనం గాయబ్. కండలకొండ సల్మాన్‌ఖాన్ వేసిన గర్వ్ సినిమా పరిస్థితీ అంతే. అదేంటో జి అన్న పదంతో టైటిల్ మొదలయ్యే సినిమాలు వేటికీ కలిసిరావడం లేదు. 'గర్వ్'కు అదిరిపోయే ఓపెనింగ్స్ వచ్చాయి. కానీ ఆ తరువాత జనం జాడలేరు. 'పెద్ద హీరోల సినిమాలు నచ్చడం లేదు. చిన్న హీరోల సినిమాలు సరేసరి. పోనీ బూతు సినిమాలు చూస్తున్నారా అంటే అదీ లేదు. గర్ల్‌ఫ్రెండ్ చీదేసింది. అసలీ జనానికి ఏమి నచ్చుతుందో మాకర్థం కావడంలేదు' అంటూ నిర్మాతలు తలపట్టుక్కూచుంటున్నారు.